ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం, మార్చి 27, 2026
పేజీలు : 9

## జిల్లా పాలనాధికారి ఆశీష్ సాంగ్వాన్ అధ్యక్షతన
# డీసీసీ / డిఎల్ఆర్సి సమావేశం



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 26. (ప్రజాజ్యోతి)** గురువారం మినీ సమావేశం మందిరం లో జిల్లాలో బ్యాంకింగ్ సేవలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబంధించిన డిసిసి/డిఎల్ఆర్సి సమావేశం విజయ వంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.సభలో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై అమలు పరిస్థితిని సమీక్షించారు. 30.12.2025న జరిగిన గత సమావేశం లో ఆమోదించబడ్డ వాటిపై తీసుకున్న చర్యల నివేదికను పరిశీలించి, అనేక రంగాలలో పురోగతి నమోదైనట్లు గుర్తించారు.వ్యవసాయ రంగంలో పంట రుణాలు, టర్మ్ రుణాలు, మౌలిక సదుపాయాల రుణాల మంజూరు, పునరుద్ధరణను వేగవంతం చేయాలని బ్యాంకులకు సూచించారు.ఎంఎస్ఎంఈ రంగంలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంతో రుణ మంజూరులో మెరుగుదల, స్వయం సహాయక బృందాల (ఎస్హెచ్జి) బ్యాంక్ అనుసంధానం కింద ఎంసిపిల అమలు పురోగతి ఎస్హెచ్జి రుణాల కింద ఉన్న ఎన్పిఏ ఖాతాల రికవరీ కోసం

# అడుగంటిన భూగర్భ జలాలు

**- ఎండుతున్న పంటలు**
**- అయోమయంలో రైతులు**
**- ప్రత్యామ్నాయం దిశగా రైతుల ఆశలు..!**

రామారెడ్డి మార్చ్ 26 (ప్రజాజ్యోతి)

రోజురోజుకు అడుగంటుతున్న భూగర్భ జలాలు, సాగుకు తగిన నీరు అందక, ప్రభుత్వం ఓవైపు వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నాం, సాగునీరు రైతులకు ఏ విధంగా అయినా అందించడానికి ప్రజా ప్రభుత్వం ముందుంది. రైతుకు ఏ ఒక్క గుంట కూడా ఎండకుండా పంట పండేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తుంది? మరోవైపు చేతికి అందే దశలో పంటలు ఎండుతున్న తరుణం. జిల్లాలో వరి ఎక్కువ సాగు చేస్తున్న తరుణంలో అడుగంటిన జలాలకు బోర్లు ఎత్తిపోతున్నాయి. నీళ్లు అడుగంటిన సందర్భంగా వేసిన పంటలకు నీరు అందక ఎండిపోతున్న వైనం. ప్రత్యామ్నాయ మార్గంగా కొన్ని మండలాలలో గతంలో సర్వేలు చేశారు. ప్రస్తుతం శూన్యం అనే చెప్పవచ్చు గత ప్రభుత్వంలో కాళేశ్వరం నీళ్లు తీసుకువస్తాం



## శ్రీరాముడి జననం, కల్యాణం, పట్టాభిషేకం
# అన్నీ నవమి రోజే!



**మెండోరా:మార్చి /26 (ప్రజా జ్యోతి):**

హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినాల్లో ఒకటైన శ్రీరామనవమి, భక్తులలో అపారమైన భక్తిశ్రద్ధలను కలిగించే మహోత్సవంగా భావించబడుతుంది. త్రేతాయుగంలో చైత్ర శుద్ధ నవమి నాడు, పునర్వసు నక్షత్రంలో, కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం సమయంలో శ్రీరాముడు జన్మించాడని పురాణాలు వివరిస్తున్నాయి.

అయోధ్య రాజు దశరథుడికి సంతానం లేకపోవడంతో వశిష్ట మహర్షి సూచన మేరకు నిర్వహించిన పుత్రకామేష్టి యాగం ఫలితంగా అగ్నిదేవుడు ఇచ్చిన పాయసాన్ని త్రాగిన తరువాత కౌసల్యకు శ్రీరాముడు జన్మించగా, కైకేయికి భరతుడు, సుమిత్రకు లక్ష్మణుడు, శత్రుఘ్నుడు జన్మించారు.

శ్రీమహావిష్ణువు దశావతారాలలో ఏడవ అవతారంగా అవతరించిన శ్రీరాముడు, ధర్మ స్థాపన కోసం భూమిపై అవతరించి రావణాసురుడిని సంహరించాడు. పద్నాలుగేళ్ల అరణ్యవాసం అనంతరం అయోధ్యకు చేరుకున్న శ్రీరాముడికి పట్టాభిషేకం కూడా చైత్ర శుద్ధ నవమి రోజునే జరిగినట్లు భక్తుల నమ్మకం. ఇదే రోజున శ్రీ సీతారాముల కల్యాణం జరిగినట్లు విశ్వాసం ఉంది.

**రామరాజ్యం -- ధర్మానికి ప్రతీక**

రామరాజ్యంలో ప్రజలు సుఖసంతోషాలతో

# అడుగంటిన భూగర్భ జలాలు

ప్రతి చెరువు కుంటలు నింపుతాం అని సర్వేలు చేశారు. తదుపరి మరిచారు.మరోవైపు సాగు నీరు అందక వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటలు కళ్ల ముందు ఎండిపోతుంటే కర్షకులు మనోధైర్యాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి దాపురించింది.రైతుల సమస్యలను తీరుస్తామన్న ఆలోచన పాలకులకు గాని, సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడం, కర్షకుల కు యమ శాపంగా మారింది. కామారెడ్డి, జిల్లాలో ని పలు గ్రామాలలో పంట సాగు కోసం, సాగునీటి కోసం అన్నదాతలు ఆందోళనలు నిరసన కార్యక్రమాలు చేపట్టే విధంగా కోపోద్రికులై ఉన్నారు.వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచిత కరెంటు అందిస్తుందని ప్రభుత్వం ప్రస్తుతం సుమారు 16 గంటలు అందిస్తుంది. అయినా కూడా భూగర్భ జలాలు అడుగంటడంతో చేసేదేమీ లేక బోర్లు నీళ్లు పోయాక దీనికి తోడు పంటలకు సాగు నీరు అందక కర్షకుల కళ్ళ ముందే ఎండిపోతుంటే కన్నీటి పర్వతం అవుతున్నారు. తాజాగా కామారెడ్డి జిల్లా లో పలు మండల కేంద్రంల లో సాగు నీరు అందక పంటలు ఎండు దశకు చేరుకున్నాయి. ఇదే దిశలో కామారెడ్డి మండలానికి చెందిన కామారెడ్డి రవి గౌడ్ తన పంటపొలం ఎండిపోతున్న తరుణంలో తట్టుకోలేక సుమారు 1500 నుండి 2000 రూపాయలు చెల్లించి వాటర్ ట్యాంకర్ తో వరి పొలానికి నీళ్లు పట్టుకున్న వైనం. పంట పొలానికి దారి సరిగా ఉంటే ఇలా ప్రత్యామ్నాయం కొంతమేర గట్టి ఎక్కుతుంది. అదే చెరువులు కుంటల కింద వరి పొలాలు ఉంటే మాత్రం రైతులకు నానా అవస్థలు పడే అవకాశం లేకపోలేదు? ఇకనైనా ప్రభుత్వం యంత్రంగా స్పందించి.ఏటి కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపినచో ప్రత్యామ్నాయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాసంగి పంటలకు సాగునీరు అందించడం జరుగుతుంది. ఇకనైనా గతంలో చేసిన సర్వేను ప్రభుత్వం మరో మారు ఆలోచించి రైతులకు అందుబాటులో సాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఎండుతున్న



పొలాలకు తోడు ప్రకృతి వైపరీత్యం వలన పంటలకు చీడపీడలు సోకి ముఖ్యంగా వారిలో మోగి పురుగు వలన నానా అవస్థలు పడుతున్న రైతాంగానికి గుది బండ లాగా సమస్యలు తలెత్తుతున్నాయి. వేసిన పంటలు సరిగ్గా లేక సరైన దిగుబడి వస్తుందో రాదో అని ఆందోళన లో కర్షక లోకం బాధపడుతోంది. కొందరు రైతులు ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకుల ద్వారా వరి పొలానికి నీరు అందిస్తున్నారు. చివరి దశలో నైనా పెట్టుబడి కష్టం అందితే చాలు అనుకుంటున్నా రైతాంగం

ఇప్పటికే సగం పంటలు దెబ్బతిన్నాయి ఉన్న పంట అయిన చేతికి అందుతుందా లేదా అని అయోమయంలో కర్షకులు.

జిల్లా పాలనాధికారి ఆశీష్ సాంగ్వాన్ అధ్యక్షతన

## డీసీసీ / డిఎల్ఆర్సి సమావేశం

సంయుక్త చర్యలు,

ఎస్సీ/ఎస్టి కార్పొరేషన్ల పథకాల కింద యూనిట్ల స్థాపనలో కొంత పురోగతి పెండింగ్‌లో ఉన్న వాటి లక్ష్యాలను చేరుకోవాలని

మత్స్య,పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన కే సి సి రుణ దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని సూచించారు.

డిసిసి/డిఎల్ఆర్సి సమావేశాలకు బ్యాంక్ కంట్రోలర్ల హాజరు తప్పనిసరి అని స్పష్టం చేశారు.

సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు:

వార్షిక రుణ ప్రణాళిక 2025–26 లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకులు మరింత కృషి చేయాలని,

ప్రాధాన్యతా రంగాలకు రుణ ప్రవాహాన్ని పెంచాలని,

పెండింగ్ దరఖాస్తులు, ఎన్పిఏ ఖాతాల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని

బ్యాంకులు తమ డేటాను సకాలంలో సమర్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

అన్ని శాఖలు బ్యాంకులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఆర్థికాభివృద్ధిని బలోపేతం చేయాలని సూచించారు.

ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మధు మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

1

### శ్రీరాముడి జననం, కల్యాణం, పట్టాభిషేకం

# అన్నీ నవమి రోజే!



జీవించారని పురాణాలు చెబుతున్నాయి. తండ్రి మాటను నిలబెట్టుకోవడానికి రాజ్యాన్ని వదిలి అరణ్యవాసం చేసిన రాముడు, ఆదర్శపురుషుడిగా నిలిచాడు. అందుకే ఆయనను రఘురాముడు, రఘుపతి, రాఘవేంద్రుడు వంటి పేర్లతో పిలుస్తారు.

రామనామ మహిమ

"శ్రీ రామ రామ రామేతి…" అనే శ్లోకాన్ని మూడుసార్లు జపిస్తే విష్ణు సహస్రనామ, శివ సహస్రనామ పారాయణ ఫలితం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. రామనామ స్మరణ పాపాలను నశింపజేసి మోక్షాన్ని ప్రసాదిస్తుందని భక్తులు విశ్వసిస్తున్నారు.

భక్త రామదాసుగా ప్రసిద్ధి చెందిన కంచర్ల గోపన్న పరాకాష్టను చూపించాడు.

శ్రీరామనవమి ఆచారాలు

ఉగాది నుండి ప్రారంభమయ్యే చైత్ర నవరాత్రుల్లో భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తూ నవమి రోజున ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కొన్ని ప్రాంతాల్లో సీతారాముల కల్యాణం, పట్టాభిషేకం ఘనంగా నిర్వహిస్తారు.

ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో శ్రీరామ జన్మ వేళ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం విశేషం.

రాశుల వారీగా నైవేద్యాలు

శ్రీరామనవమి రోజున జన్మరాశిని బట్టి నైవేద్యాలు సమర్పిస్తే శుభఫలితాలు కలుగుతాయని విశ్వాసం:

మేషం: దానిమ్మ
వృషభం: రసగుల్లా
మిథునం: కాజూ బర్ఫీ
కర్కాటకం: కొబ్బరి/మేవా బర్ఫీ
సింహం: బెల్లం లేదా రామఫలం
కన్యా: జామ పండు
తులా: కలకండ/యాపిల్
వృశ్చికం: నువ్వుల లడ్డూ
ధనుస్సు: శెనగపిండి స్వీట్లు
మకరం: నేరేడు/నల్ల ద్రాక్ష
కుంభం: సపోటా/చాక్లెట్ బర్ఫీ
మీనం: జిలేబీ/అరటిపండు

రామనామం -- తారక మంత్రం

'రామ' అనే నామంలోనే గొప్ప శక్తి నిహితమైందని శాస్త్రాలు చెబుతున్నాయి. 'రా' అనగానే పాపాలు బయటకు వచ్చి దహించుకుపోతాయి, 'మ' అనగానే అవి మళ్లీ లోపలికి ప్రవేశించవని విశ్వాసం.

ముగింపు

ధర్మం, సత్యం, కర్తవ్యబద్ధతకు ప్రతీకగా నిలిచిన శ్రీరాముడు యుగయుగాల పాటు ఆదర్శపురుషుడిగా నిలుస్తూనే ఉంటాడు. శ్రీరామనవమి సందర్భంగా ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సత్య మార్గంలో నడవాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

సిహెచ్. రాజు
(ప్రజా జ్యోతి రిపోర్టర్, మెండోరా)

# నవోదయలో 156వ ర్యాంకు

## -- చిన్న మల్లారెడ్డి పాఠశాలకు అపూర్వ గౌరవం

**కామారెడ్డి రూరల్ మార్చి 26 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామంలోని బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాలకు చెందినప్రతిభావంతురాలు, మా ఆణిముత్యం విభూతి గీత శ్రీ 86.25 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకమైన 156వ ర్యాంకును అందుకొని కేంద్రీయ నవోదయ విద్యాలయాలలో ప్రవేశం పొందడం గ్రామానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. సాధారణ కుటుంబంలో జన్మించి, కఠోర శ్రమ, పట్టుదలతో ఈ స్థాయి విజయాన్ని అందుకోవడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, “విభూతి గీత శ్రీ సాధించిన ఈ విజయం మా పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది. ఆమె భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం” అని తెలిపారు. ఉపాధ్యాయుల బృందం కూడా ఆమె కృషి, క్రమశిక్షణను కొనియాడుతూ, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.విద్యార్థిని ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినికి పుస్తకాలు అందజేసి ప్రోత్సహించారు. గ్రామ సర్పంచ్ భీమయ్య, లక్ష్మి రాజు మాట్లాడుతూ, “గ్రామానికి ఇలాంటి ప్రతిభావంతులు రావడం చాలా గర్వంగా ఉంది. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ త్రివేద్ ముఖ్య



అతిథిగా పాల్గొని విద్యార్థిని విజయాన్ని అభినందించారు. అలాగే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థినిని అభినందించారు. గ్రామంలో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడంలో ఈ విజయాలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

విభూతి గీత శ్రీ సాధించిన ఈ అరుదైన విజయంతో చిన్న మల్లారెడ్డి గ్రామం మొత్తం ఆనందోత్సాహాల్లో మునిగిపోయింది. ఈ విజయంతో గ్రామంలోని మరెన్నో విద్యార్థులు ప్రేరణ పొందుతూ తమ లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# జూదం జీవితాలను చిన్నాభిన్నం చేస్తుంది

**- అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం**
**-నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూద స్థావరంపై మెరుపు దాడి: ఏడుగురు పట్టివేత**
**-జిల్లాలో అక్రమ పేకాట స్థావరాలపై నిఘా**
**- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 26. (ప్రజాజ్యోతి)**

జూదం అనేది కేవలం ఒక వ్యసనం మాత్రమే కాదు, అది ఒక కుటుంబం యొక్క ఆర్థిక పునాదులను కూల్చే సామాజిక మహమ్మారి. క్షణికానందం కోసం జూదానికి బానిసలైతే, అది అప్పుల ఊబిలోకి నెట్టి, చివరికి ఆత్మహత్యల వంటి దారుణమైన పరిణామాలకు దారితీస్తుంది. ప్రజలు, ముఖ్యంగా యువత ఇటువంటి అక్రమ మార్గాలకు దూరంగా ఉండి, బాధ్యతాయుతమైన పౌరులుగా తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలి. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు” అని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర స్పష్టం చేశారు.

నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నస్రుల్లాబాద్ గ్రామంలో అక్రమంగా జూదం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు, ఎస్సై పి. రాఘవేంద్ర ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి




తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 9,280 నగదుతో పాటు, ఏడు మొబైల్ ఫోన్లు మరియు ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి చట్ట వ్యతిరేక పనులు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి సమాచారం అందించాలని పోలీస్ శాఖ కోరుతోంది. అక్రమ కార్యకలాపాల గురించి వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డైల్ 100 కు ఫోన్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# ఈ నెల 29 మహా ధర్నాను విజయవంతం చేయాలి

## - జిల్లా అధ్యక్షుడు అల్లావుద్దీన్

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 26. (ప్రజాజ్యోతి)**

జిల్లాలోని ప్రతి డిపార్ట్మెంట్ నుండి ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఈనెల 29న జరగబోయే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో మహధర్నా సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ , జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ మాట్లాడుతూ మన హక్కుల కోసం ఛలో హైదరాబాద్ ధర్నాను పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. అలాగే ఏజెన్సీ విదానాన్ని రద్దు చేసి కార్పోరేషన్ ద్వారా ““సమాన పనికి సమాన వేతనం” ప్రతినెల 5వ తేదీ లోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి ఉద్యోగికి ఆరోగ్య భద్రత ఇస్తూ హెల్త్ కార్డు మంజూరు చేయాలన్నారు . అలాగే బిస్వాల్ కమిటీ ప్రకారం ప్రతి సంవత్సరం ఉద్యోగికి వెయ్యి రూపాయలు ఇంక్రిమెంట్ కల్పించాలని కోరారు. ఉద్యోగి సర్వీస్లో మరణించిన లేదా రిటైర్మెంట్ అయిన వారి కుటుంబ సభ్యులకు 10 లక్షల ఆర్థిక సహాయం అందచేసి చనిపోయినవారి కుంటుంబంలో ఒకరికి ఉద్యోగశీ కలిపించాలి.అలాగే మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ఉప అధ్యక్షులు అనసూయ,మునీర్,ఇక్రమ్, సంయుక్త కార్యదర్శి నగేష్ , మహిళ సంయుక్త కార్యదర్శి అనిత జేఏసీ కార్యవర్గ సభ్యులు మహేష్, పరమేశ్వరి, తదితర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.



# గర్గుల్ జెడ్పీహెచ్ఎస్‌లో “స్కిల్ ఇన్ విలేజ్



**కామారెడ్డి, మార్చి 26(ప్రజా జ్యోతి):**

కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో “స్కిల్ ఇన్ విలేజ్” (ఎస్ ఐ వి గ్రాడ్యుయేషన్ వేడుకను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామీణ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడం, స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడం లక్ష్యంగా గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటం విశేషం.

పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడి, సాంస్కృతిక కార్యక్రమాలతో కళకళలాడింది. విద్యార్థులు తమకు నేర్పిన నైపుణ్యాలను ప్రదర్శిస్తూ నిర్వహించిన ప్రదర్శనలు, ప్రాజెక్టులు, సృజనాత్మక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చేతిపనులు, కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మక ఆలోచనలతో చేసిన ప్రదర్శనలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి (ఎంఈఓ) యెల్లయ్య , గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ , ఉప సర్పంచ్ ప్రవీణ్ , ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శంకర్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, అలాగే ఎస్ఐవి క్లస్టర్ హెడ్ రాజేష్ పాల్గొన్నారు.కార్యక్రమాన్ని సెంటర్ టీచర్ అనూష గారి ఆధ్వర్యంలో సమగ్రంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, “గ్రామీణ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు జీవన నైపుణ్యాలు కూడా అవసరం. ఈ ‘స్కిల్ ఇన్ విలేజ్’ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతోంది” అని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు, విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, జీవన విధానంలో ఉపయోగపడే నైపుణ్యాలను కూడా అందించాలనే అవసరాన్ని వారు గుర్తుచేశారు. గ్రామీణ పాఠశాలల్లో ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు పట్టణ విద్యార్థులతో సమానంగా పోటీ పడగలరని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లల ప్రదర్శనలను ఆస్వాదించారు.చివరిగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల సిబ్బంది, నిర్వాహకులను గ్రామ ప్రజలు అభినందించారు. “స్కిల్ ఇన్ విలేజ్” వంటి కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తును మలిచే దిశగా కీలక పాత్ర పోషిస్తాయని హాజరైన వారు అభిప్రాయపడ్డారు.

# కామారెడ్డి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 26. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం రోజున జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ చేతులు మీదుగా నూతన డైరీ-2026 ఆవిష్కరించడం జరిగింది. సందర్భంగా ఉద్యోగుల జేఏసీ సంబంధించిన రెండవసారి ముదిరించినందుకు గాను జిల్లా కలెక్టర్ జేఏసీ అధ్యక్షులకు మరియు జేఏసీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప అధ్యక్షుడు అరుణ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ఉప అధ్యక్షులు అనసూయ,మునీర్,ఇక్రమ్, సంయుక్త కార్యదర్శి నగేష్ , మహిళ సంయుక్త కార్యదర్శి అనిత జేఏసీ కార్యవర్గ సభ్యులు మహేష్, పరమేశ్వరి, తదితర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.



# తాసిల్దార్ ను హేమా బిందునుమర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

### – గ్రామ అభివృద్ధి అంశాలపై చర్చ

**కామారెడ్డి, మార్చి 26 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ కామారెడ్డి తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలు, పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ, ఆదాయ ధృవపత్రాలు, నివాస ధృవపత్రాల మంజూరు వంటి అంశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా వంటి అంశాలను మెరుగుపరచేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా చూడాలని, గ్రామ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సేవలు అందించే విధంగా వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. తహసిల్దార్ ఈ అంశాలపై సానుకూలంగా స్పందిస్తూ గ్రామ ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించేందుకు చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రభుత్వ సేవలను వేగవంతంగా అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అడప శ్యామ్ తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ అభివృద్ధికి తమవంతు కృషి కొనసాగిస్తామని, అధికారులు సహకరిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. సర్పంచ్ తహసిల్దార్‌ను కలవడం ద్వారా గ్రామ సమస్యల పరిష్కారానికి సానుకూల వాతావరణం ఏర్పడిందని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎన్జీవోలకు ప్రాధాన్యం

**బాన్సువాడ ఆర్సీ, మార్చి 26 (ప్రజా జ్యోతి)** సమాజ సేవలో ముందుండే స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ మండల కేంద్రానికి చెందిన "ఆశయ సాధన సేవా సంఘం" వ్యవస్థాపకులు సందుల గంగారాం నీ ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సందుల గంగారాం కు మెమొంటో, శాలువాతో గౌరవం అందజేశారు. సమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నందుకు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు, మానభంగాల నివారణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోక్సో చట్టంపై వివరాలు తెలియజేస్తూ, మహిళలు మరియు బాలికల భద్రతకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా మహిళలపై అన్యాయం



జరిగితే స్వచ్ఛంద సంస్థలు ముందుండి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సమాజంలో న్యాయం, భద్రత కోసం ఎన్జీవోలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

## అనుమతి లేకుండా రోడ్డు తవ్వకం - గ్రామపంచాయతీ ఆగ్రహం

**రాజంపేట మార్చి 26 (ప్రజాజ్యోతి)** రాజంపేట మండలం నడిమితాండ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా అధికారులు రోడ్డు తవ్వకాలు చేపట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. గ్రామ సర్పంచ్ లక్ష్మి సేర్ సింగ్, ఉపసర్పంచ్ పాలకవర్గ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎంఆర్ఓ, ఆర్ఐ, జేపిఒ, బిటి అధికారులు గ్రామంలోకి ప్రవేశించి జేసిబి ద్వారా రోడ్డు తవ్వించడం జరిగింది. ఈ చర్య పూర్తిగా చట్ట విరుద్ధమని, గ్రామపంచాయతీ హక్కులను అవమానించే విధంగా ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అనుమతి లేకుండా రోడ్డు ధ్వంసం చేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రజాప్రతినిధులను పక్కన పెట్టి ఇలాంటి చర్యలు చేపట్టడం అధికార దుర్వినియోగానికి నిదర్శనమని వారు ఆరోపించారు. ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తవ్విన రోడ్డు పునరుద్ధరణ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఇలాంటి పనులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ హక్కులను కాపాడండి -- ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి" అని వారు పిలుపునిచ్చారు.



## శ్రీ కాలబైరవ స్వామి హుండీ లెక్కింపు

**రామారెడ్డి మార్చ్ 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువైవున్న దక్షిణ కాశీగా పిలవబడుతున్నశ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం యొక్క హుండీలు 90 రోజులకు గాను 575621/- రూపాయలు లెక్కింపు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కమిషనర్ వి. విజయరామరావు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల శంకర్, రామారెడ్డి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచులు నవీన్, ఇస్సన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య, ఉపసర్పంచ్ తుమ్మల రమేష్,అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు మహిళ సంఘ సేవ సమితి సభ్యులు భక్తులు కార్యనిర్వహణ అధికారి బి. ప్రభు రాంచంద్రం గుప్తా, అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఇరు గ్రామాల వార్డ్ మెంబర్లు, సహాయకులు ఆలయ సిబ్బంది నాగరాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే ను కలిసిన నాయకులు

### -సమస్యలపై హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



**సదాశివనగర్,మార్చి 26 (ప్రజాజ్యోతి)** గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే ను కలిసిన తీర్మాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు. నా రెడ్డి సుధాకర్ రెడ్డి. గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. ను సదాశివనగర్ మండలం తీర్మాన్ పల్లి గ్రామానికి చెందిన నాయకులు కలిసి గ్రామ సమస్యలను వివరించారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి. సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ నితిన్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట మండలంలో అభివృద్ధి పనుల పరిశీలన

**రాజంపేట, మార్చి 26 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల అధికారులు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను పరిశీలించారు. సిద్దాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులను తనిఖీ చేసి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు. ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో పశువుల షెడ్ నిర్మాణాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నడిమితాండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, సర్పంచ్, ఏపీఓ, పీఎస్ పాల్గొన్నారు. అలాగే నడిమి తండా వాగులో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ శాఖ చేపడుతున్న ట్రెంచ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, డీటీ, ఎస్‌హెచ్ఓ, ఎంఆర్ఐ, జీపీఓలు, పీఎస్, ఏపీఓ పాల్గొన్నారు. శివాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయాలని అధికారులు తెలిపారు.



## తలమడ్ల పాఠశాలకు ఎస్ఆర్ హాచరీస్ గ్రూప్ నుంచి రూ.2.5 లక్షల ఫర్నిచర్ విరాళం





**రాజంపేట మార్చి 26 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలం తలమడ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలకు ఎస్ఆర్ హాచరీస్ గ్రూప్ వారు సుమారు రూ. 2.5 లక్షల విలువైన ఫర్నిచర్ మరియు ఇతర విద్యా సామగ్రిని విరాళంగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ కుమార్ గౌడ్ అభ్యర్థన మేరకు ఈ సహాయం అందింది. గ్రూప్ మేనేజ్‌మెంట్ తరఫున జీఎం సుధాకర్ రెడ్డి చొరవతో 24 డ్యూయల్ డెస్క్‌లు, 5 క్లాస్‌రూమ్ టేబుల్స్, ఒక కంప్యూటర్, స్కానర్-జీరోక్స్ సదుపాయంతో కూడిన ప్రింటర్, ఒక ఆర్ఓ వాటర్ ఫిల్టర్, 10 ఆఫీస్ కుర్చీలు పాఠశాలకు అందజేశారు. ఈ విరాళం పాఠశాల విద్యార్థుల చదువుకు, సౌకర్యాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంపై గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది ఎస్ఆర్ హాచరీస్ గ్రూప్ అధినేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా గ్రూప్ జీఎం సుధాకర్ రెడ్డి, మేనేజర్లు ఒబ్లేష్, శివకుమార్, శ్రీనివాస్‌లను గ్రామస్థులు మరియు పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ణాల లక్ష్మి జగదీష్, ఉపసర్పంచ్ నర్మల వెంకట్, మండల విద్యాధికారి పూర్ణచందర్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మండల విద్యాధికారి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## అంతరిక్ష విజ్ఞాన యాత్రకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

### చత్రపతి శివాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పెరమాండ్లు



**బీబీపేట్ ప్రజా జ్యోతి మార్చి 26**

బీబీపేట మండల కేంద్రంలో మన తెలంగాణ రాష్ట్రంలో "హర్ ఇండియన్ కా మూన్ షూట్ - శ్రీహరికోట ( విజిట్ -2026 ) అంతరిక్ష విజ్ఞానం అనే శీర్షికలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కూల్ స్టేజి నుండి మన బీబీపేట మండలం నుండి అంతరిక్ష విజ్ఞాన యాత్రకు ఎంపికైన విద్యార్థులు మామిడాల సృజన, అచ్యుత్ గౌడ్ మరియు భువన కృతిక లకు ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ తరఫున డాక్టర్ పెరమాండ్లు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.వీరు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 500 ఏళ్ల చరిత్ర కలిగిన మాచా రెడ్డి వేణుగోపాల స్వామి ఆలయ పునరుద్ధర తకు చేయూతనివ్వండి



**మాచారెడ్డి మార్చి 26. (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం మాచారెడ్డి గ్రామంలోని సుమారు 500 ఏళ్ల నాటి పురాతమైన శ్రీకృష్ణుడి ఆలయం నేడు సరైన ఆదరణ లేక విలవిల పోతుంది అత్యంత మహిమ గల ఈ క్షేత్రంలో ధ్వజస్తంభంలేకపోవడం భక్తులకు కలిసివేస్తుంది గతంలో యువతతో కలిసి ఆలయాన్ని శుబ్రం చేసినప్పటికీ శాశ్వత పునరుద్ధీకరణకు మరియు ధ్వజస్తంభ ఏర్పాటుకు దాతల సహాయం ఎంతో అవసరం మన పూర్వీకులు అందించిన ఈ అధ్యాత్మకమైన సంపాదన కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది దాతలు ఆధ్యాత్మిక చింతన గల వారు స్పందించి ఈ పుణ్య కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము దయచేసి ఒక్కసారి కృష్ణుడి మందిరాన్ని స్వయంగా దర్శించుకుని మన పురాతనమైన దేవాలయలను సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం

## వాహనాల తనిఖీలో దొరికిపోయిన మొబైల్ దొంగ: నిందితుడి అరెస్ట్,

**- నగదు మరియు సెల్ ఫోన్లు స్వాధీనం**

**-గంటల వ్యవధిలోనే మొబైల్ షాపులో దొంగతనం కేసు ఛేదించిన మాచారెడ్డి పోలీసులు**

**- మాచారెడ్డి పోలీసులను అభినందించిన జిల్లాఎస్పీ**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 26. (ప్రజాజ్యోతి)**




మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అంకిరెడ్డిపల్లి తాండ గ్రామానికి చెందిన పిర్యాదిదారుడు గూగులోత్ చందు (తండ్రి: రాములు) వారి మొబైల్ షాప్ మాచారెడ్డి చౌరస్తా వద్ద ఉండగా, తేది 25/26-03-2026 రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు షాప్ షట్టర్ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి మూడు సెల్ ఫోన్లు మరియు కొంత నగదు దొంగిలించారు. ఈ మేరకు మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది.

దర్యాప్తులో భాగంగా గురువారం ఉదయం మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ఎదుట వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో, అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అజ్మీర అశోక్ ఏ గణేష్ (వయసు: 29 సంవత్సరాలు) అనుమానాస్పదంగా బైక్‌పై వస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా, తానే తేది 25-03-2026 రాత్రి సమయంలో గూగులోత్ చందు మొబైల్ షాప్ షట్టర్ తాళాలు పగలగొట్టి మూడు సెల్ ఫోన్లు మరియు నగదు దొంగిలించినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుని గురువారం కోర్టులో హాజరుపరచడం జరిగినది.

నిందితుని వద్ద నుండి స్వాధీనం పర్చుకున్న వస్తువులు:

1.మూడు మొబైల్ ఫోన్లు 2. హెడ్‌సెట్ 3. కొంత నగదు

ఇట్టి దొంగను చాకచక్యంగా పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ , హోం గార్డ్ భాస్కర్ లను మరియు కేసు విచారణలో ప్రతిభ కనబర్చిన మాచారెడ్డి ఎస్‌హెచ్ఓ అనిల్ ని జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర అభినందించారు.

## ఉచిత హెల్త్ క్యాంప్

**రామారెడ్డి మార్చ్ 26 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామంలో గురువారం నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సిబ్బంది. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు బిపి, షుగర్, థైరాయిడ్, ఇతరత్రా వ్యాధులు ఉన్న వారిని గుర్తించి వారికి తగిన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క ఉచితంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి మారుమూల గ్రామాలలో ఉచితంగా వైద్యం అందించడం మల్లారెడ్డి నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యొక్క వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ డోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ రమేష్, వార్డు మెంబర్లు, గ్రామ కార్యదర్శి సత్యవతి,గొల్ల శంకర్, జీపీ సిబ్బంది.ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్లపై జరుగు నేరాలు ప్రేమలు మోసాల పై అవగాహన సదస్సు

**బీబీపేట్ ప్రజా జ్యోతి మార్చి 26**

బీబీపేట మండల కేంద్రంలో నీ తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో మైనర్లపై జరిగే నేరాలు, ప్రేమలు, మోసాలు మరియు సైబరు నేరాలపై వేసవి కాలంలో తీసుకోవలిసిన జాగ్రత్తలు వివిధ సామజిక అంశములపై కామారెడ్డి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశానుసారం

బీబీపేట సబ్-ఇన్స్పెక్టర్ కొండా విజయ్ సూచన మేరకు పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ

షి టీమ్ నం 8712686094 సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930

అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని మంచి లక్ష్యంతో చదువుకోవాలని ఏ చిన్న పొరపాటు చేసిన జీవితాలు నాశనం అవుతాయని.తల్లి దండ్రులు చెప్పినట్టు వినాలని తెలియజేశారు.

పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పిసి.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట ఏ ఎస్ ఐ సుబ్రహ్మణ్యం పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీ.రవీందర్ రెడ్డి కామారెడ్డి షి టీమ్.సభ్యులు డబ్ల్యూ పి సి సౌజన్య మరియు ఉపధ్యాయు బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలపై తనిఖీలు

**పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి**
**సమయపాలన తప్పనిసరి**
**సూపర్వైజర్ పద్మజ స్పష్టం**

కామారెడ్డి, మార్చి 26 (ప్రజా జ్యోతి):

కామారెడ్డి మండలం పరిధిలోని ఇస్రోజీవాడి, శబ్దిపూర్ గ్రామాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్ పద్మజ సుదీర్ఘంగా తనిఖీ చేశారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యా పరమైన అభివృద్ధి లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించబడినట్లు తెలిపారు.తనిఖీల సందర్భంగా కేంద్రాల హాజరు నమోదు పుస్తకాలు, మెనూ చార్ట్ అమలు, భోజన నాణ్యత, పరిశుభ్రత, పిల్లల సంరక్షణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నడవాలని, ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని సూపర్వైజర్ పద్మజ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించడం అత్యంత కీలకమని, చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పిల్లలకు ప్రతిరోజూ పోషకాహారంతో కూడిన, పరిశుభ్రమైన భోజనం అందించాలన్నారు. అలాగే ఉదయం సమయంలో పిల్లలను వారి ఇళ్ల నుండి సురక్షితంగా కేంద్రానికి తీసుకురావడం, పాఠశాల సమయం పూర్తయ్యాక మళ్లీ వారిని వారి ఇళ్ల వద్దకు చేర్చడం బాధ్యతగా తీసుకోవాలని ఆదేశించారు.
తనిఖీలలో భాగంగా పిల్లల ఎత్తు, బరువులను కొలిచి వారి ఆరోగ్య స్థితిని అంచనా వేశారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని టీచర్లకు సూచించారు. పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, శుభ్రత అలవాట్లపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.



అదేవిధంగా, అంగన్వాడీ కేంద్రాల్లో వంటశాల నిర్వహణ, నిల్వ ఉంచే ఆహార పదార్థాల నాణ్యత, తాగునీటి సదుపాయాలపై కూడా పరిశీలన చేపట్టారు. మెనూ చార్ట్ ప్రకారం ఆహారం అందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల్లో తల్లిదండ్రులతో కూడా మాట్లాడి పిల్లల ఆరోగ్యం, విద్యపై వారు చూపాల్సిన శ్రద్ధ గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాలు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, అందరూ కలిసి వాటిని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇస్రోజీవాడి అంగన్వాడీ టీచర్ భాగ్యకృప, ఆయా భార్గవి, శబ్దిపూర్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.
చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యా అభివృద్ధి కోసం అంగన్వాడీ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలని సూపర్వైజర్ పద్మజ స్పష్టం చేశారు.

## లింగయ్యపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన సర్పంచ్ రాజయ్య

**కామారెడ్డి, మార్చి 26 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలంలోని లింగయ్యపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మాణంలో ఉన్న గృహాలను గ్రామ సర్పంచ్ రాజయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రటరీ నవనీతతో కలిసి లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు.
సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ, పేద ప్రజలకు స్థిర నివాసం కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందించిన నిధులను సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.గ్రామపంచాయతీ సెక్రటరీ నవనీత మాట్లాడుతూ, నిర్మాణ పనులను దశల వారీగా పూర్తి చేస్తే తదుపరి విడత నిధులు సకాలంలో విడుదల అవుతాయని తెలిపారు. అవసరమైన సాంకేతిక సహాయం, మార్గదర్శకత్వం అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,



లబ్ధిదారులు, వార్డ్ సభ్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగంగా పూర్తయ్యేలా అందరూ కలిసి కృషి చేయాలని నాయకులు కోరారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ

**--కాంప్లెక్స్ హెచ్ఎం కు ఘన సన్మానం**

**సదాశివనగర్, మార్చి 26(ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలం దగ్గి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ. సభ్యులు.పాఠశాలను సందర్శించి వాటి పరిసరాలను పరిశీలించి పాఠశాల తిరిగి పున ప్రారంభం కావడానికి కృషి చేసినటువంటి కాల్వరాల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రెడ్డి. ని అభినందించి వారిని సన్మానించడం జరిగింది. ప్రాథమిక పాఠశాలను పాఠశాల తిరిగి పున ప్రారంభం కావడానికి స్థానిక గ్రామ ప్రజలతో మాట్లాడి విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా విద్యార్థిని తల్లిదండ్రుల తో మాట్లాడి పాఠశాలను పున ప్రారంభించడానికి పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా సహాయ శక్తులుగా గ్రామ ప్రజలకు విద్యపై ఉన్న విలువలను తెలిపి సహకరించిన కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి. ని అభినందించి సన్మానించడం జరిగింది. 12 సంవత్సరాల తర్వాత మోగిన బడిగంట కు విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంతో ఆనందంగా ఉండడం అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పాఠశాలను సందర్శించిన వారిలో విద్య పరిరక్షణ కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు కే.శ్రీనివాస్. విద్య పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు చింతల లింగం. సహాయం దక్షులు విజయరామరాజు. ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య. కార్యదర్శి జి.విట్టల్. కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి. దగ్గి పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు సిఆర్పి నందు రావు. తదితరులు పాల్గొన్నారు.



## దేశ రాజధాని లో ఎం ఎస్ ఎన్ పై ఫిర్యాదు

-- ఎంఎస్ఎన్ పరిశ్రమపై ఢిల్లీలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు
-- పెరుగుతున్న వాయు కాలుష్యం
-- భూగర్భ జలాలు సైతం విషతుల్యం
-- విష జలాలతో చెరువులోని చేపలకు ఖరీదు కట్టిన వైనం
-- సామాన్యుడి ప్రాణం ఖరీదు ఎంత
-- కార్మికులకు భద్రత కరువు, లైఫ్ ఇన్సూరెన్స్ కు నోచుకోని కార్మికులు
-- పై అంశాలపై అవిశ్రాంత పోరాటం
-- కంచర్ల గ్రామవాసి పేంజర్ల మహేందర్ రెడ్డి



**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 26, భిక్నూరు (ప్రజా జ్యోతి)**
చిలికి చిలికి గాలి వానగా మారుతున్న ఎం ఎస్ ఎన్ పరిశ్రమ వ్యవహారం. పరిశ్రమలకు వ్యతిరేకంగా ప్రజా సేకరణలో భిక్నూరు శివార్లలో నూతనంగా ఏర్పాటు చేయదలచుకున్న పరిశ్రమలకు వ్యతిరేకంగా 18 గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు పరిశ్రమలు వద్దు, వ్యవసాయమే ముద్దు అని పరిశ్రమలకు వ్యతిరేకంగా ప్రజా సేకరణ లో ఖరాఖండీగా వ్యతిరేక తీర్మానాలు ప్రభుత్వానికి తెలిపారు. అతి చిన్న పరిశ్రమగా ప్రారంభమై నాలుగు బ్లాకులతో ప్రారంభమై నేడు 16 బ్లాకులుగా విస్తీర్ణం చెంది, తెలంగాణలోని అతిపెద్ద పరిశ్రమగా ఎం ఎస్ ఎన్ రూపాంతరం చెందింది. దీనివల్ల పరిశ్రమ వ్యర్థాల ద్వారా చెరువులోని చేపలు మృతిచెందితే ఆరు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించింది. అదేవిధంగా వాయు కాలుష్యంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనారోగ్యాల పాలయి, అర్థం కాని వ్యాధులతో ఆరోగ్యం క్షీణించి మరణించిన సంఘటనలు ఉన్నాయి. పరిశ్రమకు వ్యతిరేకంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎన్నోసార్లు ధర్నాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని, ప్రజల ప్రాణాలు పోతున్నాయి అని పరిశ్రమ ముందు మొరపెట్టుకుంటున్న యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. 250 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించిన ఈ పరిశ్రమపై ప్రభుత్వం కొరడా ఝులిపించకపోతే భావితరాలకు భవిష్యత్తు లేకుండా పోతుంది. కామారెడ్డి జిల్లాలోనే వ్యవసాయ రంగంలో చెరుకు,వరి, మొక్కజొన్న పంటలతో సస్యశ్యామలంగా ఉన్న ఈ నేలను ఎంఎస్ఎన్ పరిశ్రమ విష రసాయనాలతో, వాయు కాలుష్యంతో భ్రష్టు పట్టిస్తుంది. ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలో పరిశ్రమ నుండి వెలువడే రసాయనాల విషపు గాలుల వల్ల దుర్వాసన వ్యాపించి ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు. ఈ పరిశ్రమల తీరు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో ఈ నేలలో పంటలు పండేవి అని రాబోయే తరాలకు చెప్పుకోవాల్సి వస్తుందని ఆవేదనతో కంచర్ల గ్రామవాసి పెంజర్ల మహేందర్రెడ్డి తను పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి ఒక అడుగు ముందుకేసి ఎంఎస్ఎన్ కంపెనీ కాలుష్యంపై ఢిల్లీ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎం ఎస్ ఎన్ పరిశ్రమ నుండి వెలబడుతున్న వాయు కాలుష్యం, జల కాలుష్యం, వ్యర్థాల ద్వారా వెలువడుతున్న దుర్వాసన లపై ప్రత్యామ్నాయ మార్గాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో పరిశ్రమ యాజమాన్యం హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, ప్రజా ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది.

## తహశీల్దార్ ఎదుట గ్రామస్తుల బైండోవర్

నాగిరెడ్డిపేట్,మార్చి26( ప్రజాజ్యోతి):
గ్రామపంచాయతీ భవన నిర్మాణ స్థల విషయంలో అక్కంపల్లి,కిచ్చన్నపేట గ్రామస్తుల మధ్య బుధవారం ఘర్షణ జరగడంతో గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఇరు వర్గాలపై కేసు నమోదు చేసిన విషయం విధితమే. అక్కంపల్లి గ్రామానికి చెందిన 22 మంది,కిచ్చన్నపేట్ కు చెందిన 21 మంది వ్యక్తులపై కేసు నమోదు కావడంతో గురువారం నాగిరెడ్డిపేట్ తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జీ తహశీల్దార్ రాజేశ్వర్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.అక్కంపల్లి గ్రామంలో బందోబస్తు కొనసాగుతుందని పోలీస్ పికేట్ ఏర్పాటు చేశామని గ్రామంలో అల్లర్లను సృష్టించిన,నిబంధనలకు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శ్రీరామ నవమి సందర్భంగా వైన్స్ షాపులు బంద్: పోలీస్ కమిషనర్ వెల్లడి

**నిజామాబాద్ రూరల్: మార్చి, 26 (ప్రజ జ్యోతి)**
శ్రీరామ నవమి పండుగ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలలో భాగంగా వైన్స్ షాపులు మరియు ఇతర మద్యం విక్రయ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రకటించారు.
తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968లోని సెక్షన్ 20(1) ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్‌లలో ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని తెలిపారు.
దీనిలో భాగంగా జిల్లాలోని కళ్ళు దుకాణాలు, కల్లు డిపోలు, ఐఎమ్ఎల్ (ఏూ4) షాపులు, 2-బి బార్లు, క్లబ్బులు, టిడి-1, సిఎస్-2 లాంటి మద్యం విక్రయ కేంద్రాలు మార్చి 27 ఉదయం 6 గంటల నుండి మార్చి 28 ఉదయం 6 గంటల వరకు పూర్తిగా మూసివేయబడనున్నాయి.
శాంతిభద్రతలు కాపాడడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు ఈ ఆదేశాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని కోరారు.



## శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి శోభాయాత్రలపై పోలీసుల మార్గదర్శకాలు

### డి.జె వాడకం పూర్తిగా నిషేధం

నిజామాబాద్ రూరల్: మార్చి, 26 (ప్రజాజ్యోతి)
నిజామాబాద్ జిల్లాలో నిర్వహించనున్న శ్రీరామ నవమి మరియు హనుమాన్ జయంతి శోభాయాత్రల నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా శోభాయాత్రలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ర్యాలీలు పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాలని, సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.
గత సంవత్సరం అనుసరించిన మార్గాలనే ఈసారి కూడా పాటించాలని, కొత్త రూట్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ర్యాలీ నిర్వాహకులు తప్పనిసరిగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకుని, వారికి ముందస్తుగా సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు.అదేవిధంగా డీజే సౌండ్ సిస్టమ్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. డ్రోన్ల వినియోగం కూడా అనుమతించబడదని స్పష్టం చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




సమావేశంలో పాల్గొన్న నిర్వాహకులు తమ సందేహాలు, సూచనలు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సమగ్రంగా స్పందించారు.
ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, నిజామాబాద్ టౌన్ ఏసీపీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. అలాగే విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, ఆర్య సమాజ్, హిందూ వాహిని, ఏబీవీపీ తదితర సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

# జానపద కళలను ఆదరించాలి..

### – బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు

నాగిరెడ్డిపేట్, మార్చి26(ప్రజాజ్యోతి):

అంతరించిపోతున్న జానపద కళలను కాపాడాలని, జానపద కళాకారులను ఆదరించాలని బిజెపి పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు అన్నారు.గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో నాగిరెడ్డిపేట బిజెపి నాయకురాలు కొండ మీరాతాయి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జానపద కళా పోటీలను నిర్వహించారు.ఈ పోటీ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంతరించిపోతున్న కోలలు,భజనల పోటీలను మండలంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, భజనల వల్ల పంచేంద్రియాలు అంకితభావంతో పని చేస్తాయని ఏకాగ్రతతో పనిచేస్తే ఏదైనా లక్ష్యాన్ని సాధించవచ్చు అని ఆయన తెలిపారు. ఈ మూడు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో మండలంలోని ఆయా గ్రామాల నుంచి 6 కోలల బృందాలు,11భజన బృందాలు ఈ పోటీలో పాల్గొన్న ట్లు నిర్వాకులు తెలిపారు.కోలల పోటిల్లో మొదటి బహుమతిగా చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన బృందం,రెండవ బహుమతిగా రాఘవపల్లి గ్రామానికి చెందిన బృందం, మూడవ బహుమతిగా లింగంపల్లి గ్రామానికి చెందిన బృందం గెలుపుందారు.భజన పోటిల్లో మొదటి బహుమతిగా మాల్ తుమ్మెద గ్రామానికి చెందిన బృందం, రెండో బహుమతిగా జాన్కంపల్లి గ్రామానికి చెందిన బృందం, మూడో బహుమతిగా నాగిరిపేట గ్రామానికి చెందిన బృందంలో గెలు పొందారు. వీరికి ప్రథమ బహుమతిగా రూ. 5వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 3వేలు, తృతీయ బహుమతిగా రూ. 2వేలు రూపాయలను కొండ మీరాతాయి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజమోహన్ రెడ్డి, నాగిరెడ్డిపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్,పండరి మహారాజ్, షరీఫ్ మహారాజ్, బీజేపీ నాయకులు హన్మాండ్లు, వినోద్ భూపతి రాజు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## రేంజల్ లో మహాజన సభ



రెంజల్, మార్చ్ 26(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మహాజనసభ నిర్వహించారు. ఈ సమావేశంలో జమ ఖర్చులను చదివి వినిపించారు. వరి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని రైతులు సిబ్బందికి సూచించారు. సభ్యత్వం లేని వారు నూతనంగా సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అశోక్, సొసైటీ కార్యదర్శి ఇంద్రసేన్ సొసైటీ సిబ్బంది మురళి కిషోర్, సాయిబాబా,శ్రీనివాస్, హరీష్, ఇస్మాయిల్,. రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణానికి ముస్తాబైన కోదండ రామాలయం



**నాగిరెడ్డిపేట్,మార్చి26(ప్రజాజ్యోతి):**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురష్కరించుకొని మండల కేంద్రంలో శ్రీకోదండ రామాలయ సీతారాముల కల్యాణానికి ముస్తాబైంది.. ఆలయ ధర్మ కర్త క్రీ.శే మొలుగు అంజయ్య,సావిత్రి ఆధ్వర్యంలో వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు.వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ కల్యాణ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు ఉదయం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపం నుంచి పూరవీధిల గుండా సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా నిర్వహించి ఆలయంలోకి తీసుకెళ్తామని, 10 గంటలకు స్వస్తి పుణ్యావచనం,సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహిస్తామని ఆలయ నిర్వహకులు తెలిపారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని వారు తెలిపారు.ఈ సీతారాముల కళ్యాణానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు రామభక్తులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# మహిళా సంఘం మంజూరుతో గొల్లపల్లి గ్రామంలో సంబరాలు

**- ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు పాలాభిషేకంతో కృతజ్ఞతలు వెల్లువ**



**కామారెడ్డి రూరల్ మార్చి 26 (ప్రజా జ్యోతి):**
రామారెడ్డి మండలంలోని గొల్లపల్లి గ్రామానికి మహిళా సంఘం మంజూరు కావడంతో గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ శుభసందర్భంగా గ్రామ ప్రజలు తమ ప్రియతమ నాయకుడు మదన్ మోహన్ గారికి ఘనంగా కృతజ్ఞతలు తెలుపుతూ విశేష కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కిషన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారిపై అభిమానాన్ని వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం ప్రారంభంలో గ్రామంలోని ఐకెపి మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు కలిసి ఎమ్మెల్యే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డప్పుల మోగింపు, నినాదాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుసూదన్, వార్డు సభ్యులు, ఐకెపి మహిళా సంఘాల ప్రతినిధులు, సీసీ రాజు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా సంఘం మంజూరుతో గ్రామ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని, వారి ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదపడుతుందని నాయకులు తెలిపారు.

సర్పంచ్ కిషన్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్‌మోహన్ గారు ఎప్పటికప్పుడు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళల సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ మహిళా సంఘం మంజూరు చేయడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉప సర్పంచ్ మధుసూదన్ మాట్లాడుతూ, గ్రామంలో మహిళా సంఘాల బలోపేతం వల్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని, యువతకు కూడా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐకెపి మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఎదగాలని సంకల్పించారు.

కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఎమ్మెల్యే గారికి పాలాభిషేకం నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామంలో నినాదాలు, హర్షధ్వానాలతో ఉత్సవ వాతావరణం నెలకొంది.

ముగింపులో గ్రామ ప్రజలు, నాయకులు కలిసి ఎమ్మెల్యే మదన్‌మోహన్ గారికి మరొక్కసారి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన ఆశీస్సులతో గొల్లపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# పలు అభివృద్ధి పనుల పరిశీలన

**ఏ పి డీ వామన్ రావ్**




**బీబీపేట్ ప్రజా జ్యోతి మార్చి 26**
బీబీపేట మండల కేంద్రంలో గురువారం రోజున ఏ పీ డీ వామన్ రావ్ పలు అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులను, చేపల చెరువు, నర్సరీ, మల్బరీ ఆకుతోట, ఆవుల షెడ్డు మరియు మట్టి రోడ్డు పనులను పరిశీలించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను తనిఖీ చేసి పనుల పురోగతిపై అధికారులు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వామన్ రావు మాట్లాడుతూ పనుల పురోగతి సంతృప్తి కరంగా ఉండాలని నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఏపీడి వామన్ రావు, మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, ఎంపీ ఓ అబ్బా గౌడ్, సర్పంచ్ ఏదుల సాత్విక సాయి, ఏఈ వో సంతోష్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గెరిల్లాయోధుడు కుంజరామ

**- మార్చి 27 కామ్రేడ్ కుంజ రాము వర్ధంతి**
**- గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆదివాసీ రచయితల వేదిక**

రామారెడ్డి మార్చ్ 26 (ప్రజాజ్యోతి)



ఆదివాసీ సమాజం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడానికి పాలకులు, ప్రభుత్వ విధానాలే కారణమని ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతాలు, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా తమను తామే పరిపాలించుకోడానికి, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లభించాలంటే ప్రజా ఉద్యమాలు పరిష్కారం చూపునని, స్వయం పాలన ఉద్యమాలను నమ్మిన విప్లవోద్యమ వీరుడు కుంజరాము. ప్రత్యామ్నాయంగా ఆదివాసీ గెరిల్లా పోరాటాలు తక్షణావసరమని ఎలుగెత్తి చాటిన ఆదివాసీ విప్లవోద్యమ నాయకుడు కుంజ రాము.

అవిభక్త వరంగల్ జిల్లా పాఖాల కొత్తగూడెం మండలంలోని మోకాళ్లపల్లి అనే గిరిజన గూడెంలో కోయతెగ నిరుపేద కుటుంబంలో కుంజ రాము జన్మించాడు. సమాజంలో అల్పసంఖ్యాకులైన నిరుపేదలు, ఆదివాసీలపై కొనసాగుతున్న దోపిడీ, అణచివేతలను అంతం చేసేందుకు 18 ఏళ్ల వయుస్సులోనే విప్లవోద్యమ బాటలో నడిచేందుకు అడవి తల్లి బడిలోనే అక్షరాభ్యాసం నేర్చిన ఏకైక ఆదివాసీ విప్లవ విద్యార్థి 35 ఏళ్ల పాటు సాగిన తన అజ్ఞాత ఉద్యమ జీవితంలో ప్రజాస్వామ్య, సామాజిక మార్పు కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక ఉద్యమాల రూపకల్పనలో క్రియాశీల పాత్ర పోషించాడు. మూడు తరాలుగా సాగుతున్న విప్లవోద్యమంలో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడిన ఆదివాసీ ముద్దుబిడ్డ.

ఉమ్మడి విప్లవ పార్టీలో మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనలను ఆకళింపు చేసుకొని' జనశక్తి' పార్టీలో తిరుగులేని విప్లవ నాయకుడిగా ఎదుగుతున్న తరుణంలో విప్లవోద్యమంలో ఏర్పడ్డ చీలికల్లో భాగంగా సిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కొనసాగుతుండగా, అరెస్టు కాబడి జైలు జీవితం గడిపిన సమరశీలి. శ్రామికుల, రైతుకూలీల న్యాయ పోరాటాన్ని నడిపించి, నవ సమాజ స్థాపన కోసం భావసారూప్యత గల ఉద్యమ శక్తులను సమీకరించి, రాజ్యాధికారం సాధించాలంటే అణగారిన వర్గాల పోరాటాలు ప్రధాన భూమిక పోషించాలని భావించి, వివిధ కుల సంఘాలైన తుడుం దెబ్బ, మాదిగ దండోరా, డోలి దెబ్బ, మోకు దెబ్బ, పూసల కేక లాంటి అనేక కుల సంఘాలను సంఘటిత పర్చిన ఆదివాసీ యోధుడు. తన 35 ఏళ్ల అజ్ఞాత జీవితంలో రాము ఆదివాసీ సమాజానికి స్వయంపాలన రావడం అసాధ్యమని ఆదివాసీ ఉద్యమ కెరటాలైన రాంజీ గోండు, కుమ్రంభీం, సోయంగంగులు లాంటి వీర యోధుల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ఆదివాసీల జీవన నినాదమైన 'జల్-జంగల్-జమీన్' కోసం, 'మా ఊళ్లో మా రాజ్యం' అనే స్వయం పాలన కాంక్షతో పోరాడారు.

భారత రాజ్యాంగం కల్పించిన 5వ షెడ్యూల్ భూభాగమంతా స్వయం పాలన కింద ఉండాల్సింది. జాతి మనుగడ, అస్తిత్వ పరిరక్షణకై ఆదివాసీ ప్రజా ఉద్యమాలే కాకుండా సాయుధ గెరిల్లా తరహా పోరాటమే శరణ్యమని భావించిన రాము 2004, సెప్టెంబర్ 30న 'ఆదివాసీ లిబరేషన్ టైగర్స్' (ఎఎల్టీ)ని స్థాపించాడు. సామాజిక అసమానతలపై పోరాడుతున్న మారోజు వీరన్నతో సమకాలికంగా రాము పని చేశారు. అదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు గల షెడ్యూల్డ్ ప్రాంతాలను ఐక్యం చేస్తూ ప్రత్యేక పరిపాలన విధానాన్ని, స్వయం పాలనను ఆదివాసీలకే అందించాలని తద్వారా అదివాసీ సమాజం విద్య, ఉద్యోగ, రాజీకయ, ఆర్థిక రంగాల యందు పురోగతి సాధించగలదని అందుకు అదివాసీ యువత నిర్విరామంగా పోరాటం చేయడం కోసమే ఆదివాసీ లిబరేషన్ టైగర్ ఆవిర్భవించిందని, యువతతను సమీకరించి ఉద్యమిస్తున్న తరుణంలో ఏఎల్టీ బలపడితే షెడ్యూల్డ్ ప్రాంతాలపై తమ ఆధిపత్యం చెల్లదని రాజ్యం రాముపై నిఘా పెంచింది. ఏజెన్సీ ప్రాంతాలలో గల వనరులు- కొండ చీపుర్లు మొదలుకొని ఇసుక వరకు బాక్సైట్, మంగనీసు, ఇనుప ఖనిజాల సంపదను కొల్లగొట్టడం వీలుపడదని గ్రహించిన ప్రభుత్వం ఆదివాసీ లిబరేషన్ టైగర్ దళాన్ని మట్టు బెట్టాలని తలచింది. 2005 మార్చి 27న వరంగల్, ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఎర్రమ్మ గుట్టలపై సమావేశమై ఉన్న రాము ఎన్ కౌంటర్ లో అసువులు బాశాడు.

# నేడు శ్రీరామనవమి

**- ముస్తాబైన ఉభయ ఆలయాలు**

రామారెడ్డి మార్చ్ 26 (ప్రజాజ్యోతి)



రామారెడ్డి మండల కేంద్రం లోని పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్ర రాజం రాజేశ్వర ఉభయ ఆలయాల బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా జరపడం జరుగుతుంది. ఈ యొక్క వేడుకలు అనతిగా జరుగుతున్న వైనం. ఈ యొక్క వేడుకలలో భాగంగా గురువారం ఉభయ ఆలయాలలో కార్యక్రమాలు, గరుడ ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ట, గరుడ ముద్దులు, బేరి పూజ, దేవతా ఆహ్వానము, హోమం బలిహరణం రాత్రి హనుమంత వాహన సేవ జరుగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కుశనోల రమేష్, సెక్రటరీ రాజేందర్, కోశాధికారి సౌడం నవీన్, అదేవిధంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను అత్యంత ఘనంగా వైభవంగా కన్నుల విందుగా సీతారాముల కల్యాణాన్ని జరపడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమానికి ప్రజలు, భక్తులు, భారీగా తరలివచ్చి ఈ యొక్క వివాహ వేడుకలో పుణ్య దంపతులు కల్యాణ వేదికపై స్వామివారి కల్యాణాన్ని జరిపించేందుకు ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. తదుపరి మహా అన్నదానాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు

# ఉగ్రవాయి గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాల శిబిరం

**కామారెడ్డి రూరల్, మార్చి 26 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో
గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు పశువుల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో ఉగ్రవాయి గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు (ఫుట్ అండ్ మౌత్) టీకాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.పశువులకు వ్యాధులు రాకుండా నివారించేందుకు, ముఖ్యంగా గాలికుంటు వంటి అంటురోగాల నుంచి రక్షించేందుకు ఈ టీకాలు ఎంతో కీలకమని వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆవులు, ఎద్దులు, మేకలు వంటి పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. పశువుల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ రైతులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకమని అన్నారు. పశువులు ఆరోగ్యంగా ఉంటేనే పాలు, పంటల పనుల్లో రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకా కార్యక్రమాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
పశువైద్యుడు డాక్టర్ రవి కిరణ్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వ్యాప్తి చెందితే పశువులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని, అందుకే ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. టీకాలు వేయించడం ద్వారా వ్యాధి నివారణతో పాటు పశువుల ఉత్పాదకత కూడా పెరుగుతుందని వివరించారు.
ఈ కార్యక్రమంలో బాలు, ప్రవీణ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన పశుసంవర్ధక శాఖ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు. గ్రామంలో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు తరచూ నిర్వహించాలనే అభిప్రాయాన్ని రైతులు వ్యక్తం చేశారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి మార్చి 26**
కామారెడ్డి పట్టణంలోని గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి సహాయ చెక్కుల పంపిణీ కార్యక్రమానికిఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూఆనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా మారిందని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. వైద్య చికిత్సల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలబడటం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని ఆయన అన్నారు.ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ విధానం. అవసరమైన సమయంలో సహాయం అందించడమే నిజమైన పాలన" అని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిజమైన లబ్ధిదారులకు సహాయం అందేలా అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలు, పట్టణ



ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు 36 లక్షలు 96 మంది బాధితులకు ఈ చెక్కులు అందించామని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ మంజూరు అయ్యేలా తన వంతు కృషి కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.అలాగే ముందు ముందు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ చెక్కులు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో భూ దందా

## • సహకరించిన సెక్రెటరీ కార్తీక్

ధర్పల్లి :మార్చ్/ 26 (ప్రజాజ్యోతి).

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దమ్మన్నపేట గ్రామంలో
అమాయక ప్రజల ఆశలను
రిక్క దినకర్ గ్రామ కార్యదర్శి కలిసి చేసిన మాయజాలం

కమ్మరి లింగాచరి ప్లాట్ ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించినట్టుగా వెలుగులోకి వచ్చింది.నకిలీ పత్రాలు సృష్టించి, ఒకే ప్లాట్‌ను పలువురికి రిజిస్ట్రేషన్ చేస్తూ లక్షల రూపాయల మోసానికి పాల్పడుతున్నారు. వెలుగుచూసిన ఈ భూ కబ్జా ఉదంతం స్థానికంగా కలకలం రేపుతోంది.
అసలేం జరిగింది?
విశ్వసనీయ సమాచారం
ప్రకారంధర్పల్లి మండల యూత్ ప్రెసిడెంట్ రిక్క దినాకర్ కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటూ ధర్పల్లి మండలం దమ్మపేట గ్రామంలో గల కమ్మరి లింగ చారి కి గవర్నమెంట్ ఎస్సీ కాలనీ లో ప్లాట్ ఇవ్వడం జరిగింది. దానిని రిక్క దినకర్ ఇతరుల పేరున రిజిస్ట్రేషన్ చేయించినట్టు బాధితులు



లాబో దిబో మని మొత్తుకుంటున్నారు.
అక్కడున్న ప్లాట్ ఉన్న భూమిని తమదేనని నమ్మబలికారు.
నకిలీ సేల్ డీడ్లు ,ఫోర్జరీ సంతకాలతో పత్రాలు సిద్ధం చేశారు. జీ పీ సెక్రెటరీ కార్తీక్ ఇందులో ప్రధాన పాత్ర పోషించినట్టు స్పష్టంగా తెలుస్తుందిబాధితులు తమ ప్లాట్లలో తీరా విచారిస్తే, ఆ భూమి ఇప్పటికే వేరే వ్యక్తుల పేరిట ఉందని, నిందితులు సృష్టించినవి అన్నీ దొంగ పత్రాలని తేలింది. ఒకే ప్లాట్‌ను వేరే వారిపై రిజిస్ట్రేషన్ చేసినట్లు కూడా గుర్తించారు. బాధితులకు న్యాయం చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జీతాల కోసం మిషన్ భగీరథ సిబ్బంది నిరసన

మెండోరా: మార్చ్/ 26 (ప్రజా జ్యోతి)
మెండోరా ,ముప్కాల్, బాల్కొండ, మండలాల పరిధిలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాలో పనిచేస్తున్న లైన్‌మెన్‌లు, సిబ్బంది తమకు రావాల్సిన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు.
మిషన్ భగీరథ పంప్ హౌస్ గేట్ ముందు నిలబడి సిబ్బంది తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని వారు అధికారులను కోరారు.జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని సిబ్బంది వాపోయారు.
ఈ నిరసనలో సూపర్వైజర్ నాగరాజ్‌తో పాటు విఘ్నేష్, నరేందర్, గంగాధర్, సుదీర్, సతీష్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సీతారాముల కళ్యాణానికి తలంబ్రాలు సిద్ధం

**బీబీపేట్ ప్రజా జ్యోతి మార్చి 26**
బీబీపేట మండల కేంద్రంలో నీ శ్రీ నగేశ్వర దేవాలయంలో శుక్రవారం జరగబోయే శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవానికి తలంబ్రాలు సిద్ధం చేయబడ్డాయి. ఇట్టి కార్యక్రమంలో గ్రామ మహిళలు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీబీపేట ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణం వీక్షించడం అదృష్టం అని, దంపతులు కళ్యాణానికి హాజరైతే ఆరోగ్యం, సుఖశాంతులు, పాడిపంటలు బాగుంటాయని గ్రామ ప్రజలు బాగుండాలని వారు కోరారు. అందరూ విచ్చేసి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు.

# ఎండ తీవ్రతకు రక్షణగా టోపీల పంపిణీ

**--ఎండ తీవ్రతకు టోపీల పంపిణీ చేసిన ఎస్సై పుష్పరాజ్.**



**సదాశివనగర్, మార్చి 26 (ప్రజాజ్యోతి)**
సదాశినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ఎండ తీవ్రతకు టోపీలు పంపిణీ చేసిన ఎస్సై పుష్పరాజ్.
ఎస్సై పుష్ప రాజ్. మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువ ఉండడం వల్ల బయట విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి రక్షణగా ఉండే విధంగా వైట్ కలర్ టోపీల ను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. టోపీలు వాడడం వల్ల ఎండ ప్రభావం తగ్గి విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తోడ్పడుతుందని అలాగే సిబ్బంది ఆరోగ్యం పట్ల ఎల్లప్పుడూ శ్రద్ధ వహిస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది టోపీల ను స్వీకరించారు.

# గురుకుల పరీక్షల్లో భార్గవి విద్యాలయం విద్యార్థుల ప్రతిభ

**మెండోరా:మార్చి /26 (ప్రజా జ్యోతి):**
మెండోరా మండల కేంద్రంలోని భార్గవి విద్యాలయం విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచారు. మొత్తం నలుగురు విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో ముగ్గురు విద్యార్థులు గురుకులాల్లో సీట్లు సాధించడం గర్వకారణంగా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ తెలిపారు.ఈ సందర్భంగా సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల తరపున అభినందించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు.పిల్లలకు గురుకులాల్లో సీట్లు రావడంతో వారి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇది మంచి ఆరంభమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం మరియు ఇతరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రభావం తో సిలిండర్ ధర పైకి

ఆర్మూర్,మార్చి 26 ప్రజాజ్యోతి
ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామం లో గ్యాస్ సిలెండర్ బండి దగ్గర జనం అంతర్జాతీయ యుద్ధం కారణంగా వంట గ్యాస్ రవాణా నిల్చిపోవడం తో గ్రామీణ ప్రాంతం లో పరిస్థితి చెప్పుకోలేని విదంగా ఉంది ఒకప్పుడు ప్రతి వారం గ్రామాలకు వచ్చే గ్యాస్ బండ్లు ఇప్పుడు ఒకనేలా అవుతున్న రాకపోవడం తో గ్రామం లోని ప్రజలు అవస్థలు పడుతున్నారు.అలాగే సిలిండర్ ధర కూడా పెంచారు. గతంలో 970 ఉన్న ధర ప్రస్తుతం 1030 రూపాయలు పెరగడంతో మహిళలు అసహనం వ్యక్తపారుస్తున్నారు. యుద్ధం తెచ్చిన తిప్పలా ఎన్నిరోజులు భరించలో అని గ్రామ ప్రజలు తమ గోడు వినిపించారు.

